అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..




4

## థాయిలాండ్‌లో లూథ్రా సోదరుల అరెస్ట్








సంపుటి - 2 సంచిక - 238 శుక్రవారం12 డిసెంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# తొలివిడతలో కాంగ్రెస్ హవా

### 90శాతం సర్పంచ్ స్థానాల్లో పాగా -అత్యధిక సీట్లు గెల్చుకున్న కాంగ్రెస్ మద్దతుదారులు






హైదరాబాదడిసెంబర్ 11( జర్నలిస్ట్ వార్త):స్థానిక ఎన్నికల తొలి విడతలో కాంగ్రెస్ సత్తా చాటింది. అనేక గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాదించారు. దాదాపు 90శాతం స్థానాల్లో విజయ ఢంకా ఎగురేశారు. తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ పక్రియ కొనసాగుతుండగా, కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు అద్భుతమైన విజయాన్ని నమోదు చేసి తమ హవాను చాటారు. మొత్తం 4,231 సర్పంచ్ స్థానాలకు పోలింగ్ జరగ్గా, వెలువడుతున్న తొలి మిగతా 2లో...

## చంద్రబాబు పాలనపై మోదీ ప్రశంసలు..

### జగన్ విమర్శలను తిప్పికొట్టాలని ఆదేశం!

ఏపీ, తెలంగాణ, అండమాన్ బీజేపీ ఎంపీలతో మోదీ భేటీ

పెట్టుబడులు కూడా ఏపీ వైపు వెళుతుండటం హర్షణీయమని వెల్లడి

తెలంగాణలో బీజేపీ ప్రతిపక్ష పాత్ర పోషించట్లేదని అసంతృప్తి

తెలుగు ఎంపీలు జాతీయ అంశాలపై చురుగ్గా ఉండాలని దిశానిర్దేశం




2లో.

## ప్రధాని మోదీకి ట్రంప్ ఫోన్ కాల్...

ద్వైపాక్షిక సంబంధాలు, అంతర్జాతీయ పరిణామాలపై చర్చ

వాణిజ్యం, రక్షణ, సాంకేతిక రంగాల్లో సహకారంపై సమీక్ష

త్వరలో భారత్‌లో పర్యటిస్తానని ఇటీవల వ్యాఖ్యానించిన ట్రంప్



2లో.

## 17 నుండి 21 వరకు రాష్ట్రపతి పర్యటన



### శీతాకాల విడిది సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు

### అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు

**హైదరాబాద్,డిసెంబర్ 11( జర్నలిస్ట్ వార్త):**
**శీతాకాల విడిదిలో** భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17 నుంచి 21 వరకు హైదరాబాద్ రాష్ట్రపతి నిలయంలో బస చేస్తారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలిపారు. ఐదు రోజులపాటు రాష్ట్రంలో రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్ల పై గురువారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో

## ఆందోళనకరంగా అమిత్ షా తీరు

### ఆయన భాష కూడా సరిగా లేదు -విపక్ష నేత రాహుల్ విమర్శలు



న్యూఢిల్లీ, **డిసెంబర్ 11( జర్నలిస్ట్ వార్త):**
ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభ సమావేశాల్లో జరిగిన చర్చ సందర్భంగా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆందోళనకరంగా ఉన్నారని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ్యాఖ్యానించారు. ఆయన భాష కూడా స్పష్టంగా లేదని..అమిత్ షా ప్రసంగాన్ని ఉద్దేశించి అన్నారు.'బుధవారం నాటి సమావేశంలో.. ఓటు చోరీ అంశంపై మీడియా ముందు నేను చేసిన వ్యాఖ్యలను పార్లమెంట్‌లో చర్చకు తీసుకురావాలనిమిగతా 2లో...

# లొంగిపోవాలి

## ఫోన్ ట్యాపింగ్ కేసు: ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టు షాక్..

### జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో బేషరతుగా లొంగిపోవాలని ఆదేశం

### ప్రభాకర్ రావును శారీరకంగా హింసించవద్దని దర్యాప్తు బృందానికి సూచన



**డిసెంబర్ 11( జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న తెలంగాణ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారుల ఎదుట శుక్రవారం బేషరతుగా లొంగిపోవాలని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తునకు ప్రభాకర్ రావు ఏమాత్రం సహకరించడం లేదని, ఆయనకు గతంలో మంజూరు చేసిన మధ్యంతర అరెస్ట్ ఉపశమనాన్ని ఎత్తివేయాలని కోరుతూ సిట్ అధికారులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కేసులో కీలకమైన ఐఫోన్‌కు సంబంధించిన క్లౌడ్ ఖాతాల పాస్‌వర్డ్‌లను ఆయన రీసెట్ చేసి, సమాచారం ఇవ్వడం లేదని తమ పిటిషన్‌లో ఆరోపించారు. సిట్ దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్ మహదేవన్ ధర్మాసనం ఈరోజు విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. అయితే, విచారణ సందర్భంగా ప్రభాకర్ రావును శారీరకంగా హింసించవద్దని దర్యాప్తు బృందానికి ప్రత్యేకంగా సూచించింది. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలతో ఈ కేసులో ప్రభాకర్ రావు చుట్టూ ఉచ్చు మరింత బిగుసుకున్నట్లయింది.

## తొలి విడతలో 84.28 పోలింగ్ నమోదు

### యాదాద్రి జిల్లాలో అత్యధికంగా 92.88 ఓటింగ్

### మూడుచోట్ల లాటరీలో సర్పంచ్ల ఎన్నిక



హైదరాబాద్,**డిసెంబర్ 11( జర్నలిస్ట్ వార్త):** తెలంగాణలో తొలి విడత జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు పోటెత్తారు. 45,15,141 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఫలితంగా మొదటి దఫా ఎలక్షన్స్‌లో 84.28 పోలింగ్ నమోదైంది. యాదాద్రి జిల్లాలో అత్యధికంగా 92.88 ఓటింగ్ నమోదైంది

## సోనియా, రాహుల్, ప్రియాంకా గాంధీలకు కలిసిన రేవంత్ రెడ్డి

ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి

గ్లోబల్ సమ్మిట్ విజయంపై వివరించిన రేవంత్

రాష్ట్ర రాజకీయాలు, ప్రభుత్వ పనితీరుపై అధిష్ఠానానికి వివరణ



న్యూఢిల్లీ, **డిసెంబర్ 11( జర్నలిస్ట్ వార్త):**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలతో సమావేశమయ్యారు. ఈ ఉదయం పార్టీ ఎంపీలతో కలిసి ఆయన అధిష్ఠానంతో భేటీ అయ్యారుమిగతా 2లో...

## లోక్‌సభలో ఈ- సిగరెట్ దుమారం

### అనురాగ్ ఠాకూర్ ప్రస్తావన..స్పీకర్ ఆగ్రహం



న్యూఢిల్లీ,**డిసెంబర్ 11( జర్నలిస్ట్ వార్త):**
పార్లమెంట్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ ఎంపీ.. సభా పరిసరాల్లోనే ఈ-సిగరేట్ తాగినట్లు బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ ఆరోపించారు. లోక్‌సభలో ఆయన ఈ విషయాన్ని స్పీకర్ ఓం బిర్లా ముందు ప్రస్తావించారు. మిగతా 2లో...

## నేడు విశాఖలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ పర్యటన...

కాగ్నిజెంట్, సత్వా క్యాంపస్‌లకు భూమి పూజ

విశాఖలో కాగ్నిజెంట్, సత్వా గ్రూప్ భారీ పెట్టుబడులు

రెండు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్న సీఎం, మంత్రి లోకేశ్

మరో 7 ఐటీ క్యాంపస్ లకు కూడా భూమిపూజ చేయనున్న లోకేశ్

రూ.3000 కోట్లకు పైగా పెట్టుబడులు, 33 వేల ప్రత్యక్ష ఉద్యోగాలు

ఐటీ హబ్‌గా విశాఖను తీర్చిదిద్దే దిశగా కీలక ముందడుగు



2లో.

# తొలి విడతలో 90శాతంపైగా కాంగ్రెస్ సర్పంచ్‌లు

## ప్రజల మద్దతు అనూహ్యంగా ఉంది -కాంగ్రెస్ ఘన విజయంపై పిసిసి చీఫ్ హర్షం

**హైదరాబాద్,డిసెంబర్ 11( జర్నలిస్ట్ వార్త):** రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారుల విజయం.. ప్రజల విశ్వాసానికి నిదర్శనమని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.

ప్రజాప్రభుత్వం పట్ల ప్రజలు మరోమారు విశ్వాసం ప్రకటించారని అన్నారు. ఇది తమకు ఎంతో స్ఫూర్తిని ఇచ్చిందని అన్నారు. ఇందుకు ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల తొలి విడతలో.. కాంగ్రెస్ మద్దతుదారులైన అభ్యర్థులు ఘన విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో సామాజిక న్యాయం స్పష్టంగా కనిపించిందన్నారు. మొదటి విడత ఎన్నికల్లో 90 శాతం కంటే ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ అనుబంధ అభ్యర్థులే గెలుపొందడం.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అద్దం పట్టే ఈ ఫలితాలు, ప్రభుత్వంపై వారి అపార నమ్మకాన్ని తిరిగి చాటుతున్నాయని టీపీసీసీ అధ్యక్షుడు విడుదల చేసిన ప్రకటనలో అభిప్రాయ పడ్డారు. పంచాయతీ ఎన్నికలను కాంగ్రెస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నేపథ్యంలో,



పార్టీ తరపున ఎన్నికల పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. నిరంతరం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులను సమన్వయం చేస్తూ గ్రామ స్థాయి వరకు ప్రచార వ్యూహాలు రూపొందించి అమలు చేసిన విధానమే ఈ విజయానికి ప్రధాన కారణమన్నారు. గ్రామీణ స్థాయిలో పార్టీని బలోపేతం చేసే క్రమంలో, ప్రజలను నేరుగా కలిసే పద్ధతి కాంగ్రెస్‌కు మరింత అనుకూలంగా మారిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండు సంవత్సరాల ప్రజాపాలన సంక్షేమం– అభివృద్ధి పథకాలతో ప్రజలకు చేరువైందని, ప్రజా పాలన పట్ల ప్రజల సంతృప్తి పంచాయతీ ఎన్నికల్లో స్పష్టంగా ప్రతిఫలించిందని మహేశ్‌గౌడ్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు.. గ్రామస్థాయి సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేయడం, గ్రామీణ ఓటర్లలో కాంగ్రెస్‌పై విశ్వాసం పెరిగేందుకు కారణమైందని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీలు, దళితులు, గిరిజనులు, మహిళలు, రైతులు, యువత విస్తృతంగా కాంగ్రెస్‌కు మద్దతు తెలపడం, గ్రామ పాలనా వ్యవస్థలో నూతన దిశకు సంకేతం అని వ్యాఖ్యానించారు. ఈ విజయం పార్టీకి మరింత బాధ్యతను పెంచిందని.. గ్రామీణ అభివృద్ధిని మరింత వేగవంతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి ప్రాధాన్యత కేంద్రంగా మార్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు.

# ప్రధాని మోదీకి ట్రంప్ ఫోన్ కాల్...

**ద్వైపాక్షిక సంబంధాలు, అంతర్జాతీయ పరిణామాలపై చర్చ**

**వాణిజ్యం, రక్షణ, సాంకేతిక రంగాల్లో సహకారంపై సమీక్ష**

**త్వరలో భారత్‌లో పర్యటిస్తానని ఇటీవల వ్యాఖ్యానించిన ట్రంప్**

న్యూఢిల్లీ, **డిసెంబర్ 11( జర్నలిస్ట్ వార్త):**
భారత్, అమెరికా మధ్య సంబంధాలు మరింత బలోపేతం అవుతున్నాయనడానికి సూచికగా, ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య గురువారం టెలిఫోన్ సంభాషణ జరిగింది. ఈ సందర్భంగా ఇరువురు నేతలు ద్వైపాక్షిక సంబంధాల పురోగతితో పాటు పలు ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై విస్తృతంగా చర్చించుకున్నారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యాన్ని పెంపొందించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను కొనసాగించాల్సిన ప్రాముఖ్యతను వారు నొక్కి చెప్పారు.
ఈ సంభాషణ అనంతరం ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, "అధ్యక్షుడు ట్రంప్‌తో చాలా ఆత్మీయంగా, ఫలవంతంగా సంభాషణ జరిగింది. ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించాం. ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై చర్చించాం. ప్రపంచ శాంతి, సుస్థిరత, శ్రేయస్సు కోసం భారత్, అమెరికా కలిసికట్టుగా పనిచేయడం కొనసాగిస్తాయి" అని పేర్కొన్నారు.
'భారత్–అమెరికా సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యం'లో పురోగతిని నేతలిద్దరూ సమీక్షించారు. అన్ని రంగాల్లో ద్వైపాక్షిక సహకారం నిలకడగా బలపడుతుండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా 'ఇండియా%–%యూఎస్ కాంపాక్ట్' (%జూవీూాజు%) అమలులో భాగంగా కీలకమైన సాంకేతికతలు, ఇంధనం, రక్షణ, భద్రత వంటి ప్రాధాన్యతా రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించుకోవడంపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఉమ్మడి సవాళ్లను ఎదుర్కోవడానికి, ఉమ్మడి ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లడానికి కలిసి పనిచేయాలని ఇరువురు నేతలు అంగీకరించారు.
ఇదిలా ఉండగా, గత నెలలో ట్రంప్ ప్రధాని మోదీపై ప్రశంసలు కురిపించారు. మోదీని "గొప్ప వ్యక్తి", "నా స్నేహితుడు" అని అభివర్ణిస్తూ, త్వరలోనే భారత్‌లో పర్యటించాలనే యోచనలో ఉన్నట్లు తెలిపారు. నవంబర్ 6న వైట్‌హౌస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "మోదీ నా స్నేహితుడు, మేం మాట్లాడుకుంటాం. నన్ను అక్కడికి రమ్మని కోరుతున్నారు. నేను వెళతాను" అని అన్నారు. 2020లో తన భారత పర్యటన అద్భుతంగా జరిగిందని కూడా ఆయన గుర్తుచేసుకున్నారు.
భారత్‌తో వాణిజ్య చర్చలు చాలా సానుకూలంగా సాగుతున్నాయని ట్రంప్ వెల్లడించారు. ఈ వ్యాఖ్యలకు బలం చేకూరుస్తూ, వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవిట్ కూడా ఇటీవల కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ పట్ల ట్రంప్‌కు గొప్ప గౌరవం ఉందని, ఇరువురు నేతలు తరచుగా మాట్లాడుకుంటారని ఆమె తెలిపారు. వాణిజ్య అంశంపై భారత ప్రతినిధులతో తమ బృందం ఉన్నతస్థాయిలో చర్చలు జరుపుతోందని స్పష్టం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా జరిగిన ఫోన్ సంభాషణ రెండు దేశాల మధ్య వ్యూహాత్మక బంధాన్ని మరింత పటిష్ఠం చేసే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగుగా భావిస్తున్నారు.

# నేడు విశాఖలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ పర్యటన...

**కాగ్నిజెంట్, సత్వా క్యాంపస్‌లకు భూమి పూజ**

అమరావతి, **డిసెంబర్ 11( జర్నలిస్ట్ వార్త):**
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత విశాఖపట్నం ఐటీ రంగంలో భారీ పెట్టుబడులను ఆకర్షిస్తోంది. నగరాభివృద్ధిలో కీలక మైలురాళ్లుగా నిలిచే రెండు భారీ ప్రాజెక్టులకు రేపు (డిసెంబరు 12) శ్రీకారం చుట్టనున్నారు. అంతర్జాతీయ ఐటీ దిగ్గజం కాగ్నిజెంట్‌తో పాటు, ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ సత్వా గ్రూప్ తమ క్యాంపస్‌ల నిర్మాణానికి భూమి పూజ చేయనున్నాయి. ఈ రెండు ప్రాజెక్టుల ద్వారా విశాఖలో రూ.3,000 కోట్లకు పైగా పెట్టుబడులు రానుండగా, ప్రత్యక్షంగా 33 వేలకు పైగా ఉద్యోగాలు లభించనున్నాయి.
విశాఖ కాపులుప్పాడ ఐటీ హిల్స్‌లో 21.31 ఎకరాల్లో నిర్మించనున్న కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేస్తారు. ఈ సంస్థ రూ.1,583 కోట్ల పెట్టుబడితో మూడు దశల్లో ఈ క్యాంపస్‌ను నిర్మించనుంది. దీని ద్వారా 8 వేల మందికి ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయి. 2033 నాటికి నిర్మాణం పూర్తి కానుండగా, మొదటి దశను 2029 నాటికి పూర్తి చేసి 3 వేల మందికి ఉద్యోగాలు కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో, రుషికొండలోని మహతి ఫిన్ టెక్ భవనంలో వెయ్యి సీటింగ్ సామర్థ్యంతో ఏర్పాటు చేసిన కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యాలయాన్ని ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రారంభిస్తారు. ఈ కేంద్రం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ వంటి ఆధునిక టెక్నాలజీలపై దృష్టి సారిస్తుంది.
మరోవైపు, దేశంలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ సత్వా గ్రూప్ విశాఖ మధురవాడలోని హిల్–4లో నిర్మించనున్న 'సత్వా వాంటేజ్ వైజాగ్ క్యాంపస్'కు మంత్రి నారా లోకేశ్ శంకుస్థాపన చేయనున్నారు. రూ.1,500 కోట్ల పెట్టుబడితో 30 ఎకరాల్లో ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నారు. దీని ద్వారా ప్రత్యక్షంగా 25 వేల మందికి, పరోక్షంగా 40 వేల నుంచి 50 వేల మందికి ఉపాధి లభిస్తుందని అంచనా. ఈ క్యాంపస్‌లో కేవలం ఐటీ కార్యాలయాలే కాకుండా, అంతర్జాతీయ ప్రమాణాలతో నివాసాలు, రిటైల్, హాస్పిటాలిటీ సదుపాయాలను కూడా ఏర్పాటు చేయనున్నారు.
బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లో భారీ ప్రాజెక్టులు నిర్మించిన సత్వా గ్రూప్, విశాఖలో రాబోయే ఐదేళ్లలో 4 మిలియన్ చదరపు అడుగుల ఐటీ ఆఫీస్ స్పేస్‌ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. కాగ్నిజెంట్, సత్వా గ్రూప్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల రాకతో విశాఖపట్నం త్వరలోనే గ్లోబల్ టెక్నాలజీ, ఇన్నోవేషన్ హబ్‌గా మారనుందనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# తొలివిడతలో కాంగ్రెస్ హవా

(మొదటి పేజి తరువాయి)
ఫలితాల్లో కాంగ్రెస్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. ఇదిలా ఉండగా.. గురువారం సాయంత్రం సమయానికి వెలువడిన ఫలితాలు ఇలా ఉన్నాయి... కాంగ్రెస్: 1733, బీఆర్ఎస్ 721, బీజేపీ 133 ఇతరులు 311 స్థానాల్లో గెలుపొందారు. 90 శాతం స్థానాల్లో కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థులు విజయం సాధించారు. కాంగ్రెస్ నాయకులు దీనిని ప్రజాపాలనకు ప్రజలు ఇచ్చిన ఆమోదంగా అభివర్ణించారు. పంచాయతీ ఎన్నికలలో భాగంగా తొలి విడత పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. తొలి విడతలో 3,834 సర్పంచ్, 27,628 వార్డ్ మెంబర్ స్థానాలకు పోలింగ్ జరిగింది. సాధారణ ఎన్నికలతో పోల్చితే సర్పంచ్ ఎన్నికల్లో ఓటర్ల నుంచి భారీ స్పందన వచ్చింది. ఒక్కో జిల్లాల్లో రికార్డు స్థాయిలో పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు. పోలింగ్ జరిగిన స్థానాలతో పాటు, ఎన్నికలు ఏకగ్రీవమైన ప్రాంతాల్లోనూ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులదే పైచేయిగా ఉంది. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఏకగ్రీవమైన 45 సర్పంచ్ స్థానాల్లో కాంగ్రెస్ ఏకంగా 32 స్థానాలను దక్కించుకుంది. నల్గొండ జిల్లాలో 17, సూర్యాపేట జిల్లాలో 5, యాదాద్రి జిల్లాలో 10 ఏకగ్రీవ స్థానాల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు విజయ డంకా మోగించారు. మొదటి విడతలో 3,834 గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరగ్గా, కౌంటింగ్ పక్రియ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమైంది. బ్యాలెట్ పత్రాల లెక్కింపు మ్యాన్యువల్‌గా జరుగుతున్నందున, మేజర్ గ్రామ పంచాయతీల్లో ఫలితాలు వెల్లడికావడానికి కొంత ఆలస్యం అవుతోంది. ఎంత ఆలస్యమైనా ఈరోజే ఉప సర్పంచ్ ఎన్నికను కూడా పూర్తి చేయాలని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. ఈ ఎన్నికల్లో దాదాపు 79.15శాతం పోలింగ్ నమోదైంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ భద్రత ఏర్పాట్లు చేశారు. గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవాలు నిర్వహించకుండా పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ దాదాపు ప్రశాంతంగా ముగిసింది.. క్యూ లైన్ లో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నారు అధికారులు.. పోలింగ్ కేంద్రం ఆవరణలో మధ్యాహ్నం 1 గంటలోపు ఉన్న వారికి టోకెన్లు జారీ చేసి ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం కల్పించారు. పోలింగ్ ముగిసిన వెంటనే బ్యాలెట్ బ్యాక్స్ లను సీల్ చేశారు.. మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ పక్రియ ప్రారంభం అయ్యింది. మొదట పోస్టల్ బ్యాలెట్స్ లెక్కింపు చేపట్టారు.. సర్పంచ్, వార్డు మెంబర్ల బ్యాలెట్ పత్రాలు వేరు చేసి, కట్టలు కట్టే పక్రియ కొనసాగించారు.. అత్యధికంగా యాదాద్రి జిల్లాలో 87.93 శాతం పోలింగ్. మెదక్ జిల్లాలో 86 శాతం పోలింగ్ నమోదు. వరంగల్ జిల్లాలో 81.2 శాతం పోలింగ్ నమోదు. ములుగు జిల్లాలో 73.57 శాతం, హన్మకొండలో 75.6 శాతం, జనగాంలో 71.96 శాతం పోలింగ్ నమోదు. సూర్యాపేట జిల్లాలో 87.77 శాతం పోలింగ్ నమోదు. నల్గొండ జిల్లాలో 81.63 శాతం పోలింగ్ నమోదు. నిర్మల్ జిల్లాలో 79.81 శాతం పోలింగ్ నమోదు. ఆదిలాబాద్‌లో 69.10 శాతం పోలింగ్ నమోదు అయ్యింది.
మంచిర్యాల జిల్లాలో 77.34 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. వరంగల్ జిల్లాలో 81.2? ఓటింగ్ నమోదు.. 1గంటకు పోలింగ్ కేంద్రాల ప్రధాన గేట్లకు తాళాలు.. పోలింగ్ బూత్ ల వద్ద బారులు తీరిన ఓటర్లు.. ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా మధ్యాహ్నం 1గంట వరకు 84.2 శాతం పోలింగ్ నమోదు.. 10 నుంచి 12 శాతం ఓటర్లు క్యూ లైనల్లోనే.. 1గంట వరకు పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఓటర్లకు ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు.. భద్రాచలం, సారపాక మేజర్ పంచాయతీలో ఇంకా బారులు తీరిన ఓటర్లు.. గేట్లు వేసి లోపల ఉన్న వారికి ఓటింగ్‌కు అవకాశం ఇచ్చారు. ఖమ్మం జిల్లా మంచుకొండ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఏసీపీ రమణమూర్తిని పోలింగ్ ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు.
సిద్దిపేట జిల్లా ములుగు (మం) బహిలంపూర్ గ్రామంలో పోలీసులకు, గ్రామస్థుల మధ్య వాగ్వాదం.. జరిగింది. పోలింగ్ కేంద్రం వద్దకి గుంపులు గుంపులుగా రావొద్దన్న పోలీసులు.. ప్రశాంతంగా నడుస్తున్న పోలింగ్ సరళిని పోలీసులు చెడగొడుతున్నారని గ్రామస్థుల ఆగ్రహం. వ్యక్తం చేశారు.
పెద్దపల్లి జిల్లా మంథని మండలం తోటగోపాయ్యపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మదరవేన పర్వతాలు యాదవ్ ను మంథని సీఐ రాజు ఇంటి లోపల నుంచి బయటకు ఈడ్చుకుంటూ వచ్చి లాఠీతో తీవ్రంగా దాడి చేసినట్లు గ్రామ ప్రజలు ఆరోపించారు. ఈ సందర్భంగా బాధితుడు పర్వతాలు యాదవ్ మాట్లాడుతూ తాను నిన్న రాత్రి మంథని నుంచి ఇంటికి వస్తుండగా లక్కేపూర్ గ్రామానికి చెందిన కొంతమంది తన ద్విచక్ర
వాహనానికి అడ్డు వచ్చి నాతో గోడవ పడి దాడి చేశారని తెలిపారు. తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో రుద్రంగి మండల కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.. ప్రజల స్పందన చూస్తే మొదటి విడత జరుగుతున్న ఎన్నికల్లో తమ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుస్తారన్న ధీమా.. రెండేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నాం.. పదేళ్లపాటు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది.. ఇటీవల జరిగిన గ్లోబల్ సమ్మెట్ పై హరీష్

# ఆందోళనకరంగా అమిత్ షా తీరు

(మొదటి పేజి తరువాయి)
అమిత్ షాకు సవాల్ విసిరాను. ఆ సమయంలో ఆయన ఆందోళనకరంగా కనిపించారు. భాష కూడా సరిగ్గా లేదు. చేతులు వణుకుతూ కనిపించాయి. ఏ ప్రశ్నకూ నేరుగా సమాధానం చెప్పలేకపోయారు. ఎలాంటి ఆధారాలూ చూపడం లేదు. మానసికంగా ఒత్తిడికి లోనయ్యారు. మీరూ ఆ విషయాన్ని గమనించే ఉంటారు' అని అమిత్ షానుద్దేశించి రాహుల్ అన్నారు.
అయితే.. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ వర్గాలు స్పందిస్తూ.. నిన్న చర్చలు జరిగే సమయానికి అమిత్ షా అనారోగ్యానికి గురయ్యారని తెలిపాయి. లోక్ సభలో ప్రసంగించేందుకు లేచి నిల్చున్నప్పుడు ఆయన 102 డిగ్రీల జ్వరంతో ఇబ్బంది పడ్డారని చెప్పాయి. సమావేశం ప్రారంభానికి ముందే ఆయన్ను వైద్యులు పరీక్షించి మందులు ఇచ్చారని పేర్కొన్నాయి. కాగా, ఈ చర్చ సందర్భంగా.. అమిత్ షా సుమారు 90 నిమిషాల పాటు మాట్లాడారు. ఓటు చోరీ అంశంపై రాహుల్ చేస్తున్న ఆరోపణల్ని కొట్టిపారేశారాయన. కాంగ్రెస్ పార్టీయే ఓటు చోరీకి పాల్పడిందని, నాయకత్వ లోపమే ఆ పార్టీ ఎన్నికల్లో పరాజయం చెందడానికి కారణమని షా విమర్శించారు.

# చంద్రబాబు పాలనపై మోదీ ప్రశంసలు..

**ఏపీ, తెలంగాణ, అండమాన్ బీజేపీ ఎంపీలతో మోదీ భేటీ**

న్యూఢిల్లీ, **డిసెంబర్ 11( జర్నలిస్ట్ వార్త):**
ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ముందుకు సాగడం శుభపరిణామమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాష్ట్రంలో పరిపాలనపై తనకు మంచి ఫీడ్‌బ్యాక్ వచ్చిందని, పెట్టుబడులు కూడా ఏపీ వైపు వెళుతుండటం హర్షణీయమని, అది అభివృద్ధికి సూచిక అని ప్రశంసించారు. ఈరోజు ఢిల్లీలో ఏపీ, తెలంగాణ, అండమాన్ రాష్ట్రాలకు చెందిన బీజేపీ ఎంపీలతో ప్రధాని అల్పాహార విందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు అరగంట పాటు ఆయన ఎంపీలతో మాట్లాడారు.
ఈ సమావేశంలో ఏపీ బీజేపీ ఎంపీలకు మోదీ కీలక సూచన చేశారు. వైసీపీ అధినేత జగన్, ఆయన పార్టీ సోషల్ మీడియాలో చేస్తున్న విమర్శలను బీజేపీ కూడా అంతే దీటుగా తిప్పికొట్టాలని ప్రధాని ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. ఏపీలో సానుకూల వాతావరణం ఉందని, దానిని కాపాడుకోవాలని సూచించారు.
అదే సమయంలో, తెలంగాణ బీజేపీ ఎంపీల పనితీరుపై ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. రాష్ట్రంలో పార్టీ ప్రతిపక్ష పాత్రను కూడా సమర్థంగా పోషించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "మంచి టీమ్‌ని ఏర్పాటు చేసుకుని ప్రభుత్వాన్ని ఎదుర్కోవడానికి సమస్యేంటి? పార్టీ గ్రాఫ్ పెంచుకోవడానికి మంచి అవకాశం ఉన్నా ఎందుకు విఫలమవుతున్నారు?" అని ఆయన ప్రశ్నించినట్లు తెలిసింది. తెలుగు రాష్ట్రాల ఎంపీలు జాతీయ అంశాలపై చురుగ్గా స్పందించాలని, దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకోవాలని మోదీ సూచించారు.

# సోనియా, రాహుల్, ప్రియాంకా గాంధీలకు కలిసిన రేవంత్ రెడ్డి

.(మొదటి పేజి తరువాయి)
ఈ సందర్భంగా తెలంగాణలోని తాజా రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలు వంటి కీలక అంశాలపై చర్చించినట్లు సమాచారం.



రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తీసుకుంటున్న చర్యలను, ప్రభుత్వ పాలన తీరును రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పెద్దలకు వివరించారు. ముఖ్యంగా, ఇటీవల హైదరాబాద్ వేదికగా ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహించిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' ఘన విజయం సాధించిన విషయాన్ని సోనియా గాంధీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఈ నెల 8, 9 తేదీల్లో జరిగిన ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తరలివచ్చాయని ఆయన తెలిపారు. కేవలం రెండు రోజుల్లోనే వివిధ రంగాల్లో కలిపి రూ. 5.75 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించగలిగామని రేవంత్ రెడ్డి అధిష్ఠానానికి వివరించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. రాష్ట్ర అభివృద్ధికి ఈ పెట్టుబడులు ఎలా దోహదపడతాయో ఆయన వివరించినట్లు తెలుస్తోంది.

# లోక్‌సభలో ఈ- సిగరెట్ దుమారం

(మొదటి పేజి తరువాయి)
అయితే ఆ ఈ–సిగరేట్ తాగిన వ్యక్తిపై చర్యలు తీసుకోనున్నట్లు స్పీకర్ బిర్లా పేర్కొన్నారు. ఇలా ఎవరు చేసినా సహించేది లేదన్నారు. ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రశ్నోత్తరాల సమయంలో సప్లిమెంటరీ అడిగిన సమయంలో బీజేపీ ఎంపీ ఆ విషయాన్ని గుర్తు చేశారు. సభలో ఈ–సిగరెట్లకు అనుమతి ఉందా అని ఎంపీ అనురాగ్.. స్పీకర్ బిర్లాను అడిగారు. లేదు అని ఆయన సమాధానం ఇచ్చారు. అయితే గత కొన్ని రోజుల నుంచి టీఎంసీ ఎంపీ సభలో ఈ–సిగరేట్ తాగుతున్నట్లు ఎంపీ ఠాకూర్ ఆరోపించారు. ఆ ప్రతిపక్ష ఎంపీపై చర్యలు తీసుకోవాలని అనేకమంది బీజేపీ సభ్యులు డిమాండ్ చేశారు. భారీగా నినాదాలు రావడంతో.. సభ్యుల్ని స్పీకర్ బిర్లా శాంతపరిచారు. హుందాగా వ్యవహరించాలన్నారు.ఒకవేళ ఏదైనా లిఖితపూర్వక ఫిర్యాదు నమోదు చేస్తే, అప్పుగు ఆ ఎంపీపై చర్యలు తీసుకుంటానన్నారు. కొన్నేళ్ల క్రితమే ఇండియాలో ఈ–సిగరేట్లను నిషేధించారు. అయితే సోషల్ మీడియా పుకార్ల ప్రకారం.. టీఎంసీ ఎంపి మహువా మైత్రి.. పార్లమెంట్‌లో ఈ–సిగరేట్లు తాగుతున్నట్లు తెలిసింది.

# 17 నుండి 21 వరకు రాష్ట్రపతి పర్యటన

(మొదటి పేజి తరువాయి)
ఉన్నతాధికారులతో సమీక్షించారు. రాష్ట్రపతి పర్యటనకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి విస్తృత ఏర్పాట్లు చేయాలని సి.ఎస్. ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, రాష్ట్రపతి నిలయం అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలీసు శాఖ తగు భద్రతా, ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని, అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని, వైద్య, ఆరోగ్యశాఖ వైద్య బృందాన్ని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రోడ్డు భవనాల శాఖ విభాగం అవసరమైన బారికేడింగ్‌లు, ఇతర ఏర్పాట్లు చేయాలని, జీహెచ్ఎంసీ, పోలీసు శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రపతి నిలయంలో 24 గంటలు స్నేక్ క్యాచర్ బృందాన్ని అందుబాటులో వుంచాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ సమన్వయంతో రాష్ట్రపతి నిలయం పరిసరాల్లో కోతుల బెడదను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలని, అదేవిధంగా తేనెటీగలను పట్టుకోవానికి ముందుస్తు ఏర్పాట్లు చేయాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సి.వీ ఆనంద్, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పొలిటికల్ కార్యదర్శి ఈ. శ్రీధర్, అదనపు డిజిపిలు మహేష్ భగవత్, ఉఊఓఅ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ అర. ప్రియాంక, ప్రొటోకాల్ డైరెక్టర్ శివలింగయ్య ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

-----------

# తొలి విడతలో 84.28 పోలింగ్ నమోదు

.(మొదటి పేజి తరువాయి)
భద్రాద్దరి జల్లా కొత్తగూడెంలో అత్యల్పంగా 71.79 శాతం ఓటింగ్ రిజిష్టరైంది. ఆశ్చర్యంగా.. తొలి విడతలో మూడు సర్పంచి స్థానాలు లాటరీ ద్వారా తేలాయి. యాదాద్రి జిల్లా లక్ష్మక్కపల్లిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మద్దతిచ్చిన అభ్యర్థులకు 148 ఓట్లు వచ్చాయి. దాంతో, విజేతను తేల్చడం కోసం అధికారులు లాటరీ తీశారు. లాటరీలో బీఆర్ఎస్ అభ్యర్థి ఇండ్ల రాజయ్య సర్పంచ్‌గా ఎంపికయ్యారు. మెదక్ జిల్లా టేక్మాల్ మండలం సూరంపల్లిలోనూ లాటరీ తప్పలేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు సమానంగా 276 ఓట్లు వచ్చాయి. లాటరీ తీయగా బీఆర్ఎస్ బలపరిచిన మైలారం పోచయ్య సర్పంచ్ అయ్యారు. రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం చిన్న ఎల్కచెర్లలో బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు 212 ఓట్లు వచ్చాయి. రీకౌంటింగ్ లోనూ ఇద్దరికీ సమాన ఓట్లు రావడంతో అధికారులు.. టాస్ వేశారు. టాస్‌లో.. కాంగ్రెస్ అభ్యర్తి మరాఠి రాజ్‌కుమార్‌ను అదృష్టం వరించింది. ఇక రేగోడ్ మండలం కొండాపూర్‌లో ఒక్క ఓటు తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి బేగరి పాండరి గెలుపొందారు.

## బయ్యారం ధాన్యం కొనుగోలు కేంద్రంలో

# దొంగల కలకలం...!




**బయ్యారం/డిసెంబర్ 11(జర్నలిస్ట్ వార్త):**
మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న మైదాన ప్రాంతంలో సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ధాన్యం ఆరబోసుకుని ఉండగా, బుధవారం రాత్రి దొంగలు ధాన్యాన్ని పక్కనే ధాన్యం పోసిన గుర్తు తెలియని రైతు దొంగిలించినట్లు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన చింతకుంట్ల వెంకటరెడ్డి తన ధాన్యాన్ని సొసైటీ కొనుగోలు కేంద్రం వద్ద అరబోయగా,గురువారం ఉదయం ధాన్యం పట్టాలలో ఆరబోసేందుకు వచ్చి ధాన్యం కుప్పను పరిశీలించగా సుమారుగా మూడు నుండి నాలుగు బస్తాల ధాన్యం దొంగతనానికి గురైనట్లు రైతు గుర్తించినట్లు తెలిపారు.దీనిపై ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం దొంగలు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నట్లు రైతులు వాపోతున్నారు.

## దిశ రిపోర్టర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.




**బయ్యారం/డిసెంబర్ 11( జర్నలిస్ట్ వార్త):**మండల కేంద్రంలోని బయ్యారం మండల దిశ రిపోర్టర్,సీనియర్ జర్నలిస్టు,మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు,నాయిని ఇంద్రారెడ్డి తండ్రి నాయిని పుల్లారెడ్డి ఈనెల 5న, అనారోగ్యంతో మృతి చెందాడు. .విషయం తెలుసుకున్న ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి బుధవారం రాత్రి వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్పునందించారు.అనంతరం వారి కుటుంబ బాగోగుల విషయాలను అడిగి తెలుసుకున్నారు.కుటుంబానికి అండగా ఉంటామని,అధైర్య పడవద్దని వారికి భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,వెంకటపతి, నాయకులు సుధాకర్ రెడ్డి,శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, వార్త రిపోర్టర్ సుమన్ రెడ్డి,కపిల్,ప్రకాష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటేద్దాం.

### -14వ వార్డు అభ్యర్థి పెద్దినేని శాంతను గెలిపిద్దాం.






**బయ్యారం/డిసెంబర్ 11( జర్నలిస్ట్ వార్త):**బయ్యారం మేజర్ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 14వ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెద్దినేని శాంత(బేబీ)గ్రామ పంచాయతీ 14వ వార్డులో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు,కట్టుగూడెం గ్రామంలో 14వ వార్డు విస్తరించి ఉన్నందున గ్రామాలలో అభివృద్ధికి ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా అని అన్నారు.వార్డు స్థాయిలో నిజమైన మార్పును తీసుకురావడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.ప్రభుత్వ నిధులతో పనులు పారదర్శకంగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ నేపథ్యంలో, గ్రామస్తులు తమ ఓటు హక్కు వినియోగించుకుని,తమకు కేటాయించిన గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని 14వ వార్డు అభ్యర్థి పెద్దినేని శాంత(బేబీ) ఓటర్లను కోరారు.

## అన్నెం వెంకటేశ్వర రెడ్డికి నివాళులర్పించిన డాక్టర్ మట్టా




**తల్లాడ/డిసెంబర్11(జర్నలిస్ట్ వార్త):**తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కి,అన్నేం వెంకటేశ్వర రెడ్డి గుండెపోటు కారణంగా మృతి చెందినారు.ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ కుర్నవల్లి గ్రామంలో అన్నెం వెంకటేశ్వర్ రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో కాప సుధాకర్, దిరిశాల నరసింహారావు, జక్కంపూడి కిషోర్,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులందరూ పాల్గొన్నారు.

## స్టూలు గుర్తుకు ఓటేయ్యండి..

### -6వ వార్డు మెంబెరుగా గెలిపించండి.

### -అభ్యర్థి తిరుమల స్వర్ణలత.






**బయ్యారం/డిసెంబర్ 11( జర్నలిస్ట్ వార్త):**
మండలంలో సిపిఐ,సీపీఎం పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ బయ్యారం గ్రామ పంచాయతీ 6వ వార్డు మెంబరుగా పోటీ చేస్తున్న తిరుమల స్వర్ణలత గురువారం నాయకులతో, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు.నిత్యం ప్రజల్లో అందుబాటులో ఉంటానని. తమకు కేటాయించిన స్టూలు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని 6వ వార్డు ఓటర్లను కోరారు.ప్రభుత్వం అందించే నిధులతో పాటు తమ వంతు ఆర్థిక సేవలు అందించి 6వ వార్డు అభివృద్ధిలో ముందంజలో ఉండే విధంగా కృషి చేస్తామని ప్రజల మద్దతుతో వార్డును, గ్రామాన్ని మరింత అభివృద్ధిలోకి తీసుకోచ్చేందుకు కృషి చేస్తానని తిరుమల స్వర్ణలత ఓటర్లకు తెలియజేశారు.

## సర్పంచ్ కోసూరిధనలక్ష్మి గుర్తు కత్తెర ఓటు వేసి గెలిపించండి




**తల్లాడ/డిసెంబర్11(జర్నలిస్ట్ వార్త):**
తల్లాడమండలం, బాలపేట గ్రామపంచాయతీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీప్రజల బలముతోసర్పంచ్ అభ్యర్థి
కోసూరి ధనలక్ష్మి కత్తెర గుర్తుకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి, బాల పేటగ్రామపంచాయతీ అభివృద్ధికిప్రజలందరూసహకరించవలసిందిగా నాయకులు కార్యకర్తలు, ప్రజల , మహిళలు యువకులు ఒక్క అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజల్ని కోరారు.

## బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి



**తల్లాడ/డిసెంబర్11(జర్నలిస్ట్ వార్త)**
బి ఆర్ ఎస్ పార్టీ తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ అభ్యర్థి. పెరిక నాగేశ్వరరావు. చిన్నబ్బాయి ఏడో వార్డులో ముమ్మరంగా ప్రచారంలో పాల్గొనడం జరుగుతుంది. మీ అమూల్యమైన ఓటు బ్యాటు గుర్తుపై వేసి చిన్నబ్బాయి ని. అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా ఈ ప్రచారంలో బి ఆర్ ఎస్ పార్టీ తల్లాడ టౌన్ అధ్యక్షులు జివిఆర్. నాయకులు గుండ్ల నాగన్న. మాజీ వార్డు సభ్యులు తేలూర్ రఘు. టిడిపి నాయకులు కృష్ణార్జునరావ్. ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ గ్లోబల్ ఐకానిక్ అవార్డు అందుకున్నసాయిబాను



**భద్రాద్రి కొత్తగూడెం/డిసెంబర్ 11(జర్నలిస్ట్ వార్త):** జిల్లాకు చెందిన మూవీ మేకప్ ఆర్టిస్ట్, మహిళా నాయకురాలు, సామాజిక సేవకురాలు, ఉమెన్స్ వారియర్స్ తెలంగాణ జాయింట్ సెక్రటరీ అయిన సాయిబాను ఆయోగ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ డే సందర్భంగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ హైదరాబాద్ ఫౌండర్ కొప్పుల విజయ్ కుమార్ నేషనల్ చైర్మన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు హోల్డర్ ఆధ్వర్యంలో, హిప్నో డాక్టర్ పద్మ కమలాకర్, ఐపీఎస్ శ్రీనివాస్, సైదులు వారి చేతుల మీదుగాతెలంగాణ సరస్వత పరిషత్ కింగ్ కోటి హైదరాబాద్ లో " డాక్టర్ ఏ పి జెఅబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ గ్లోబల్ అచీవ్మెంట్ అవార్డు" తీసుకోవడం జరిగింది. సామాజిక సేవ చేస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్న సాయిబాను. మూవీ మేకప్ ఆర్టిస్ట్ గా ఎదుగుతూ,మహిళలకు ఉచితంగా కొత్తగూడెం లో బ్యూటిపార్లోర్ ట్రైనింగ్ ఇస్తున్నారు. కేరళ నుంచి స్పెషల్ గా తెప్పించే హెయిర్ ఆయిల్స్, వెయిట్ లాస్ ఆయిల్స్ చాలా తక్కువకే అందరికి ఇస్తున్నారు.మహిళలు ఎల్లపుడు తమ కాళ్ళ మీద నిలబడేలాగా చేస్తున్నారు. మహిళలలో ఎన్నో గొప్ప కార్యక్రమాలు చేసి ధైర్యంను నింపుతూ ముందుకు దూసుకుపోతున్నారు. ఏ ఆడపిల్లకు అన్యాయం జరిగిన ముందు ఉండి పోరాటం చేస్తున్నారు. సామాజిక అసమానతలకు గురికాకుండా, మానవ హక్కుల గురించి అవగాహనా కల్పిస్తున్నారు. మహిళలు రాజకీయాలలో కూడా ఇంకా అభివృద్ధి చెంది ముందుకు రావాలి. ఇలాంటి అవార్డ్స్ మరెన్నో రావాలి అని కోరుకుంటున్న. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా... హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొప్పుల విజయ్ కుమార నేషనల్ చైర్మన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు గారు,మరియు డాక్టర్స్, లాయర్స్, పోలీస్ ఆఫీసర్స్, మరియు మిగతా వాళ్ళు పాల్గొన్నారు. ఈ అవార్డు అందుకున్నందుకు అందరికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపినారు.

## అభివృద్ధిని చూసి ఓటేయ్యండి

### కత్తెర గుర్తును గెలిపించండి





**తల్లాడ/డిసెంబర్11(జర్నలిస్ట్ వార్త):** ముద్దనూరు తెలుగుదేశం పార్టీ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి యలమల రామ్మోహన్ రెడ్డిఇంటి ఇంటికి వెళ్ళి విస్తృతంగా ప్రచారం చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.సమస్యల పరిష్కారం, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. కావున ఈనెల 17వ తారీకు జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నా గుర్తు కత్తెర గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ముద్దనూరు ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రావూరి రవి ప్రసాద్ వార్డు అభ్యర్థి గుర్తు గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి,గ్రామంలో. ప్రజలఆశీస్సులతోనే ముద్దనూరు గ్రామ పంచాయతీ అండదండలతో పోటీకి దిగుతున్నట్లు ,గ్రామపంచాయతీ 9 వార్డుగా పోటీ చేస్తున్న అభ్యర్థిగా, రావుల రవి ప్రసాద్ ప్రచారంలో వార్డు గ్యాస్ పొయ్యి గుర్తుకి ఓటు వేసి గెలిపిస్తారని ప్రార్థిస్తున్నారు

## నూతన సర్పంచులకు శుభాకాంక్షలు

### - శుభాకాంక్షలు తెలిపిన కోలా నవీన్ కుమార్



**కొనిజర్ల/డిసెంబర్11(జర్నలిస్ట్ వార్త ):**కొనిజర్ల మండలం లో రామ నర్సయ్య నగర్ గ్రామం, చిన్న గోపతి గ్రామం, మరియు మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో సర్పంచులుగా పోటీ చేసే ఘన విజయం సాధించిన అభ్యర్థులకు అంబేద్కర్ యువజన సమాఖ్య అధ్యక్షులు కోదాడ నవీన్ కుమార్ శు భాకాంక్షలు ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ కల్పించిన హక్కులను పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంచాలని అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేస్తున్నటువంటి ప్రతి సంక్షేమ పథకాలు నిరుపేద కుటుంబాలకు అందే విధంగా గ్రామ అభివృద్ధి కి గ్రామ ప్రజల సహకారంతో మరింత ముందుకు తీసుకెళ్లాలని గ్రామాలను పూర్తిస్థాయిలో నిరుద్యోగ సమస్యలను విద్యారంగంలో,వైద్యరంగంలో నెలకొన్నటువంటి సమస్యలను పూర్తిగా నివారించాలని గ్రామ అభివృద్ధికి వారి యొక్క తోడ్పాటున అందించాలని నూతన సర్పంచులకు అభినందనలు తెలియజేస్తూ గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని వారికి విజ్ఞప్తి చేశారు ప్రజలకు సేవ చేయడం ఆలోచనతో ముందుకు రావడం సహజమని ఇలాంటి సమయంలో గెలుపోటములు సహజంగానే ఉంటాయని వారన్నారు ఇలాంటి సమయంలో ఎవరు కృంగిపోకుండా ఓటమికి గల కారణాలను పునరావతం చేసుకోవాలని అభ్యర్థులకు సూచించారు

## ధర్మసాగర్ యువతకు మర్రిపెల్లి అనిత పిలుపు

### నీతినిజాయితీపరులను గెలిపించండి అభివృద్ధికే మీ ఓటు

**ధర్మసాగర్ /డిసెంబర్ 11(జర్నలిస్ట్ వార్త):**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి మర్రిపెల్లి అనిత యువతను ఉద్దేశించి ప్రత్యేకంగా పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం విలువలు, నీతి, నిజాయితీ ఉన్న నాయకులనే ముందుకు తీసుకురావాలని అభ్యర్థించారు. చదువుకున్న యువతే గ్రామ భవిష్యత్తు తీర్చిదిద్దగలరని, వారి భాగస్వామ్యం ఎన్నికల్లో అత్యంత కీలకమని ఆమె పేర్కొన్నారు.యువత ఓటర్ పట్టికలో తమ పేర్లు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించిన అనిత, ఓటు అనేది కేవలం హక్కు మాత్రమే కాదు, గ్రామ దిశను మార్చే శక్తి అని చెప్పారు. అభివృద్ధి, పారదర్శకత, సేవా ధోరణి ఉన్న నాయకత్వం గ్రామానికి అత్యవసరమని, ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారంలో ముందుండే వ్యక్తులే గెలవాలని తెలిపారు.ప్రతి ఇంటికీ వెళ్లి యువతతో సమావేశాలు నిర్వహించిన అనిత, అవినీతి లేని పాలన, నిర్మానుష్యంగా ఉన్న అభివృద్ధి పనుల పునఃప్రారంభం, మహిళలుయువత కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు. గ్రామం అభివృద్ధి చెందాలంటే అన్ని వర్గాల యువత ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.గ్రామంలో శాంతి, సహకారం, సమగ్ర అభివృద్ధి తన లక్ష్యమని చెప్పిన ఆమె, టూత్ పేస్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని యువతను కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వమే ధర్మసాగర్‌ను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతుందని అనిత విశ్వాసం వ్యక్తం చేశారు.



# తన హామీల బాండ్ పేపర్ ప్రచారం తో ప్రజాదారణ పొందుతున్న స్వతంత్ర అభ్యర్థి..



**కల్లూరు/డిసెంబర్11(జర్నలిస్ట్ వార్త):** వినూత్న ప్రచారానికి నాంది పలికిన స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కొండపల్లి శ్రీనివాసరావు.మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికల లో భాగంగా ఖమ్మం జిల్లా కల్లూరు మండలం పేరువంచ గ్రామం పంచాయితీ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస రావు అధికార పార్టీ లను అభ్యర్థుల లను హడలెత్తిస్తున్నారు. ఈ నెల 17వ తారీకు జరగబోయే సర్పంచ్ ఎన్నికల ప్రచారం లో భాగంగా అతన్ని సర్పంచ్ అభ్యర్థి గ గెలిపిస్తే సొంత నిధులతో 12 హామీల మెనఫెస్టో ని 100 రూపాయల బాండ్ పేపర్ పైన రాసి గ్రామం లో ఇంటి ఇంటికి ప్రచారం చేయడం తో పాటుగా 1500 మంది ప్రజల సమక్షంలో 12 హామీల ను వివరించండం జరిగింది. ఈ హామీలకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుంది.పంటలను నాశనం చేస్తూ సంవత్సరాలుగా రైతులను ఇబ్బంది పెడుతున్న కోతుల సమస్యను ఏంత ఖర్చైనా పెట్టి శాశ్వతంగా పరిష్కరిస్తానని ఆయన 100 రూపాయల బాండ్ పేపర్ పై మొదటి హామీతోనే రైతుల్లో విశేష స్పందన వస్తుంది. అలానే పేద కుటుంబాల ఆడపిల్లల పెళ్లికి రూ. 25,116 సహాయం, గృహ ప్రవేశాలకు రూ. 10,116, ప్రసవాలకు ఆర్థిక అండ వంటి హామీలతో మహిళ ఓటర్ల విశేషంగా ఆకట్టుకున్నట్లు తెలుస్తుంది. అలానే గ్రామంలోని వ్యవసాయ కూలీలకు, ముఠాలకు ప్రమాద భీమా, ఇన్సూరెన్స్ సదుపాయాలు స్వంత నిధులతో అందిస్తానని,

అదే విధంగా అత్యవసర వైద్య చికిత్స కోసం అవసరమైన వారికి ఆర్థిక సాయం, గ్రామ చెరువుల పూడికతీత, కాలువల మరమ్మత్తులు, సాగునీటి అందుబాటును పెంచేందుకు నాగార్జునసాగర్ నీటిని గ్రామ చెరువులకు మళ్లించే లక్ష్యసాధన వినాయక చవితి, దసరా వేడుకలకు ఉచిత విగ్రహాలు, క్రైస్తవ చర్చీలకు క్రిస్మస్ సహాయం, ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా వంటి మెనిఫెస్టో తో ఉన్న 100 రూపాయాల బాండ్ పేపర్ ఇప్పుడు ఆ గ్రామంలో హాట్ టాపిక్ గా మారింది. బాండ్ పేపర్ లో ఇచ్చిన 12 హామీలే కాకుండా విపత్తులు వచ్చినప్పుడు పేద ప్రజలకు అండగా ఉంటాను అని వారి వారి అవసరాల బట్టి అదుకుంటా అని హామీ ఇస్తున్నారు. అంతేకాక ప్రతి నెలా గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి వైద్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ చేస్తానని ఆ గ్రామానికి వరాల జల్లు కురిపియటంతో ఓటర్ల కొండపల్లి శ్రీనివాస రావు వైపు మొగ్గు చూపుతున్నట్లు గ్రామ ప్రజలు తెలిపారు.

# మొదటి విడత పంచాయితీ ఎన్నికల లో అధికార పార్టీ హవా... రెండో స్థానంలో బి ఆర్ ఎస్...

**సత్తుపల్లి/డిసెంబర్ 11(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణలో జరిగిన తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది. తాజాగా వెలువడిన ఫలితాల ప్రకారం కాంగ్రెస్ పార్టీ అత్యధిక సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుని స్పష్టమైన ఆధిక్యాన్ని చూపించింది.

**ప్రస్తుతం అందిన వివరాల ప్రకారయ**

కాంగ్రెస్: 662 స్థానాలు
బీఆర్ఎస్: 259 స్థానాలు
బీజీపీ: 51 స్థానాలు
ఇతరులు: 152 స్థానాలు

వార్డు సభ్యుల ఫలితాల్లో కూడా కాంగ్రెస్ పార్టీ దూకుడు కొనసాగింది.

కాంగ్రెస్ వార్డు మెంబర్లు: 11,230
బీఆర్ఎస్: 5,000
బీజీపీ: 2,000
ఇతరులు: 7,500




కాంగ్రెస్ శ్రేణుల్లో భారీ ఉత్సాహం నెలకొంది. విజయం సాధించిన ఇతర పార్టీల అభ్యర్థులు కూడా పెద్ద సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఈ ఎన్నికల ఫలితాలు రానున్న స్థానిక సంస్థల రాజకీయ దిశపై స్పష్టమైన సంకేతాలు ఇస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు

# బ్యాట్ గుర్తుకు ఓట్లేసి దిరిశాల పద్మాని గెలిపించండి

**తల్లాడ/డిసెంబర్ 11(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం కలకోడిమ గ్రామంలో వివిధ పార్టీల నుంచి దిరిశాల నరసరావు ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అధ్యక్షతన 25 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది. వారిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారకంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలన్నీ అమలు చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరిచిన పథకాలన్నీ కలకోడిమా గ్రామానికి అందాయని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి సంక్షేమంగా



పనిచేస్తుందని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా నడుస్తుందని ఈ స్థానిక సంస్థల ఎన్నికలలో కల కోడిమ గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయినటువంటి దిరిశాల పద్మ బ్యాట్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించి మీ గ్రామ అభివృద్ధికి సహకరించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా



దయానంద్ విజయకుమార్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దిరిశాల నరసరావు , జక్కంపూడి కిషోర్, ఆ దూరి దాసురావు, అర్జున్ రావు కలకోడిమా ఇంద్రమ్మ కమిటీ సభ్యులు గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# థాయిలాండ్‌లో లూథ్రా సోదరుల అరెస్ట్

## త్వరలోనే భారత్‌కు అప్పగించనున్న అధికారులు



**న్యూఢిల్లీ,డిసెంబర్ 11( జర్నలిస్ట్ వార్త):**గోవా నైట్‌క్లబ్‌లో ఇటీవల భారీ అగ్ని ప్రమాదం సంభవించి 25 మంది మృతికి కారణమైన.. ఆ క్లబ్ యజమానులు అరెస్ట్ అయ్యారు. ప్రమాదం జరిగిన గంటల వ్యవధిలోనే ఓనర్లు సౌరభ్ లూథ్రా, గౌరవ్ లూథ్రా సోదరులు విదేశాలకు తరలివెళ్లారు. పరారీలో ఉన్న వారిని తాజాగా థాయ్‌లాండ్‌లో అక్కడి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈనెల 6న రాత్రి 'బిర్చ్ బై రోమియో లేన్ క్లబ్'లో ఈ ప్రమాదం జరగ్గా.. కొన్ని గంటలకే నిందితులైన లూథ్రా సోదరులు పరారయ్యారు. డిసెంబర్ 7న తెల్లవారుజామున 5:30 గంటలకు థాయిలాండ్‌లోని పుకెట్ వెళ్లే ఇండిగో ఫ్లైట్ ఎక్కి విదేశాలకు పారిపోయి నట్టు తేలింది. దీంతో గాలింపు చర్యల్లో భాగంగా వారిపై లుక్అవుట్ నోటీసులు జారీచేశారు. ఈ నేపథ్యంలో వారి పాస్‌పోర్టు(ఖజీబబనీసబి)లు సస్పెండ్ చేశారు అధికారులు. కాబట్టి వారు చట్టం ప్రకారం ఆ దేశంలో ఉండటానికి అనర్హులు. దీంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఈ దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. అరెస్టైన లూథ్రా సోదరులను త్వరలోనే భారత్‌కు తరలించే అవకాశమున్నట్టు తెలుస్తోంది. ఇందుకోసం గోవాకు చెందిన పోలీస్ బృందం థాయ్‌లాండ్‌కు వెళ్లనుంది. అంతకముందు.. అరెస్ట్‌కు భయపడి లూథ్రా సోదరులు ఇండియాకు తిరిగి వచ్చేందుకు నిరాకరించారు. ఈ విషయమై ముందస్తు బెయిల్ కోరుతూ ఢిల్లీలోని రోహిణీ కోర్టును కూడా ఆశ్రయించారు. తాము థాయ్‌లాండ్‌కు వెళ్లింది తప్పించుకోవడానికి కాదని, వ్యాపార పనుల నిమిత్తం మాత్రమేనని పేర్కొన్నారు.

# రామప్ప డిఫెన్స్ కళాశాల విద్యార్థి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కు ఎంపిక

**హనుమకొండ/డిసెంబర్ 11(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ ములుగు రోడ్డులో గల రామప్ప డిఫెన్స్ జూనియర్ కళాశాల విద్యార్థి, ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పూర్తి చేసిన భూపాలపల్లికి చెందిన పెద్దల అరుణ్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కి ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ ఐలీ కర్ణాకర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. గత నెలలో జరిగిన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ వాయు సెలక్షన్స్ లో మొదటి దశలో ఆన్‌లైన్ రాత పరీక్ష, ఇందులో ఇంగ్లీష్, గణితం, ఫిజిక్స్ మరియు రీజనింగ్‌లో బహుళైచ్ఛిక ప్రశ్నలు ఉంటాయని ఇంగ్లీష్ పేపర్ మినహా, ఈ పరీక్ష ద్విభాషా పద్ధతిలో (ఇంగ్లీష్, హిందీ) ఉంటుందని, తదుపరి దశకు వెళ్లడానికి అభ్యర్థులు కట్-ఆఫ్ మార్కులను సాధించాలని తెలిపారు.రెండవ దశలో శారీరక సామర్థ్య పరీక్ష (పీఎఫ్టీ), అనుకూలత పరీక్ష, రాత పరీక్షలో షార్ట్‌లిస్ట్ చేయబడిన అభ్యర్థులను రెండవ దశకు పిలుస్తారని,ఇందులోశారీరక సామర్థ్య పరీక్ష , శారీరక కొలతల పరీక్ష, పత్రాల ధృవీకరణ,అనుకూలత పరీక్షలు ఉంటాయని, ఈ పరీక్షలు అభ్యర్థి శారీరక ఓర్పు, సైనిక జీవితానికి అనుకూలత, పత్రాల ప్రామాణికతను అంచనా వేస్తాయని తెలిపారు. దశ 3లో వైద్య పరీక్షశారీరక, అనుకూలత పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు వైమానిక దళ వైద్య బృందం ద్వారా సమగ్ర వైద్య పరీక్ష నిర్వహిస్తారని,వైద్య ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నవారిని మాత్రమే తుది ఎంపిక కోసం పరిగణిస్తారని, ఈ సెలక్షన్ లోని అన్ని రౌండును పూర్తి చేసుకున్న



తర్వాత ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆఫర్ లెటర్ రావడం జరిగిందని,ఈ సందర్భంగా పెద్దాల అరుణ్ అభినందిస్తూ గతంలో జరిగిన ఆర్మీ సెలక్షన్స్ లో 12 మంది విద్యార్థులు ఎంపికైన విషయం గుర్తు చేస్తూ ఈ విజయం మిగతా విద్యార్థులకు ప్రేరణ కావాలని ఆకాంక్షించారు. కాగా గతంలో రామప్ప కళాశాల ద్వారానే ఇంటర్మీడియట్ పూర్తిచేసిన అరుణ్ యొక్క సోదరి పెద్దాల అఖిల ఇంటర్మీడియట్ విద్యతో పాటు సాఫ్ట్వేర్ ఉద్యోగాన్ని సంపాదించి ఈ సంవత్సరంలోనే దేశంలోనే ప్రముఖ విద్యాసంస్థ బిట్స్ పిలాని నుండి ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ తేజస్వి, వైస్ ప్రిన్సిపల్ తిరుపతి, ఫిజికల్ కోచ్ కమల్ అకాడమిక్ కోఆర్డినేటర్ వినోద్ జోనల్ మేనేజర్ పూర్ణచందర్, అధ్యాపక బృందం అభినందనలు తెలియజేశారు.

# కొండా సురేఖకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ

**హైదరాబాద్,డిసెంబర్ 11( జర్నలిస్ట్ వార్త):**తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు నాంపల్లిలోని ప్రత్యేకకోర్టు గురువారం నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన పరువు నష్టం దావా కేసులో మంత్రి కొండా సురేఖపై ఈ నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. అనంతరం ఈ కేసు విచారణను వచ్చే ఏడాది ఫిబ్రవరి 5వ తేదీకి నాంపల్లి ప్రత్యేక కోర్టు వాయిదా వేసింది.



# గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణానికి సందర్శకులు

## రెండోరోజున పెద్దఎత్తున తరలిరాక

**హైదరాబాద్,డిసెంబర్ 11( జర్నలిస్ట్ వార్త):** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో ఏర్పాటు చేసిన వివిధ ప్రభుత్వ స్టాళ్లు, కార్పొరేట్ కంపెనీల స్టాళ్లను గురువారం కూడా పెద్ద ఎత్తున సాధారణ ప్రజలు, విద్యార్థులు సందర్శించారు. ఉదయం నుండే పెద్ద సంఖ్యలో ఈ స్టాళ్లను దర్శించడానికి బారులు తీరారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండో రోజు కార్యక్రమాలు 'డిస్కవర్ తెలంగాణ: కల్చరల్ హెరిటేజ్ అండ్ నెక్ట్స్ జెన్ టూరిజం' అనే అద్భుతమైన సదస్సుతో ప్రారంభమైంది. వివిధ కాలేజీల నుంచి వచ్చిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ సదస్సులో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. తెలంగాణ చరిత్ర, మ్యూజియం సంస్కృతి, పర్యాటక అభివృద్ధి, ఆహార సంస్కృతి తదితర విభిన్న కోణాల్లో విలువైన విశ్లేషణలను ఈ సదస్సులో పాల్గొన్న వక్తలు వివరించారు. తెలంగాణను ప్రపంచ స్థాయిలో ఒక సాంస్కృతిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే అవకాశాలను వీరు వివరించారు. ఈ సదస్సులో డా. మామిడి హరి కృష్ణ, బిరద్ రాజారామ్, పి. పద్మావతి, గోపీ బైల్లుప్పాల లు పాల్గొని మాట్లాడారు.



అనంతరం, తెలంగాణ రైజింగ్- ఎంపవరింగ్ ఆల్, గ్రోవింగ్ టుగెదర్ అనే సదస్సులో ప్రముఖులు విద్యార్థులతో సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా చేపట్టిన ప్రగతిని మరియు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలపై క్లుప్తంగా వివరించారు ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులతో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు ఈ సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏరోస్పెస్, మూసీ రివర్ డెవలప్మెంట్, హ్యాండీ క్రాఫ్ట్స్, టూరిజం, ఎడ్యుకేషన్, కరీంనగర్ ఇక్కత్, ఫిలిగ్రి,చేర్యాల పెయింటింగ్స్, సైబర్ క్రైమ్ చెదనలో ఉపయోగించే పలు ఆధునాతన పరికరాలు,డ్రోన్స్ , రోబో తదితర 27 కు పైగా స్టాళ్లను సందర్శకులు అత్యంత ఆసక్తిగా తిలకించారు. ప్రధానంగా, ఆధునిక పరికరాలు, వైమానిక అంశాలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. కాగా, రేపు శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 7 గంటలవరకు ఈ గ్లోబల్ సదస్సు ను సందర్శించవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు.

# సర్పంచ్ ఎన్నికల్లో సంచలనం.. మరణం అతని గెలుపును ఆపలేకపోయింది



వేములవాడ **డిసెంబర్ 11( జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో గురువారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నిర్వహించిన పోలింగ్‌లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. వేములవాడ అర్బన్ మండలం చింతల్ ఠాణా ఆర్ అండ్ ఆర్ కాలనీలో మరణించిన సర్పంచ్ అభ్యర్థి విజేతగా నిలిచాడు. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన చెర్ల మురళి (50) అనే అభ్యర్థి బిఆర్ఎస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి గత గురువారం రోజున హార్ట్ ఎటాక్‌తో మరణించాడు. మరణించాక సర్పంచ్‌గా గెలిచిన చెర్ల మురళి అయితే గురువారం జరిగిన ఎన్నికల్లో ఆయనే సుమారు 700 పైచిలుకు ఓట్లు సాధించి తన సమీప అభ్యర్థిపై 378 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. దీంతో గెలిచిన అభ్యర్థి లేనందున ప్రస్తుతానికి గ్రామానికి సంబంధించిన సర్పంచ్ ఎన్నికల ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేశారు. తదుపరి చేపట్టాల్సిన చర్యలపై అధికారులు చర్చిస్తున్నారు. ఏం జరుగుతుందోనని గ్రామస్తులంతా ఉత్కంఠకు ఎదురుచూస్తున్నారు.

# నీతి నిజాయితీగా పని చేసే వారినే ఎన్నుకోవాలి.

**ఆలోచించకుండా ఓటు వేస్తే 5ఏళ్ళు అవస్థలు పడాలి. -ప్రభుత్వంలో లేని వారు ఎలాంటి నిధులు తీసుకురాలేరు..**

**కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి.**

**బిఆర్ఎస్, బీజేపీ పార్టీల అభ్యర్థులు గెలువ లేక మేము బలపరిచిన అభ్యర్థులను తప్పుడు కుస్తులు కూస్తున్నారు కబడ్దార్.**

**ఎర్ర 'బల్లి' నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు ఇష్టానుసారంగా మాట్లాడితే నాలిక చిరేస్తా**

**మహిళా, రైతు, పేద వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపిన ఎమ్మెల్యే నాగరాజు**







**ఐనవోలు/డిసెంబర్ 11(జర్నలిస్ట్ వార్త):** హన్మకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని నర్సింహులగూడెం, ములకలగూడెం, వనమాల కనపర్తి, కొండపర్తి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు టెస్కాబ్ క్యాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు , తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి

### నర్సింహులగూడెం గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా.

నర్సింహులగూడెం గ్రామ కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పోలేపల్లె శివ శంకర్ రెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపితే మీ ఊరు బాగుపడుతుంది ఇప్పటికే మీ గ్రామానికి 12 మందికి ఇందిరమ్మ ఇళ్ల కేటాయించా, 7.5 లక్షల రూపాయలతో రోడ్డు

12 లక్షలు ఎస్సీ సబ్ నిధులతో రోడ్లు డ్రైనేజీ నిర్మాణం చేపించాను 165 మంది రైతులకు రుణ మాఫీ, వడ్డీలేని రుణాలు, గ్రామానికి నా ఎమ్మెల్యే జీతం నుంచి అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేపిస్తా కమ్యూనిట్ హాల్, మినీ ఫంక్షన్ హాల్, ఓపెన్ జిమ్, లైబ్రరీ తో గ్రామానికి మరొక 20 ఇండ్లు పాటు గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పోలేపల్లె శివ శంకర్ రెడ్డి కత్తెర గుర్తుకు ఓటు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

### ములకలగూడెం గ్రామ అభివృద్ధికి సహకరిస్తా...

ములకలగూడెం గ్రామ కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి దోమల రాధిక - లింగరాజు ను భారీ మెజారిటీతో గెలిపితే గ్రామానికి మరింత నిధులు మంజూరు చేసి అభివృద్ధికి కృషి చేస్తా అలాగే %ఐ%-8 కెనాల్ మరమ్మతులు చేయించి రైతులకు ఇబ్బందులు లేకుండా చేస్తా అలాగే గ్రామంలోని చిన్న చిన్న సమస్యలను పరిష్కరించేందుకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తా రేషన్ కార్డులు, 18 సం. నుంచి పండు ముసలి వరకు ఇందిరమ్మ చీరలు, గ్రామాల్లో నూతన పింఛన్లు, మహిళమణులకు తర్వలోనే 2500, గత ప్రభుత్వం ఒక డబుల్ బెడ్ ఇల్లు ఇవ్వలేదు కానీ నేడు ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు వచ్చాయి కావున అభ్యర్థి దోమల రాధిక - లింగరాజు కత్తెర గుర్తుకు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### వనమాల కనపర్తి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా.

వనమాల కనపర్తి గ్రామ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి రిపిక ఎల్లస్వామి నీ గెలిపితే గ్రామానికి ఆదర్శ గ్రామ మార్చేందుకు తీర్చిదిద్దుతా ఇప్పటికే గ్రామానికి 24 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చా సర్పంచ్ నీ గెలిపితే మరొక 50 ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తా అలాగే గ్రామానికి అంతర్గత సిసి రోడ్లు డ్రైనేజ్ గ్రామ పంట పొలాలకు రోడ్లు నిర్మాణానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. మన ప్రజా ప్రభుత్వంలో ఆడబిడ్డకు ఆత్మగౌరవం గా ఉండాలని ఉద్దేశంతో బతుకమ్మ చీరలు ఇస్తుంటే ప్రతిపక్ష పార్టీలు డబ్బులు వసూలు చేస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరుని చేయాలని గొప్ప సంకల్పంతో ముందుకు వెళుతున్న సందర్భంగా ప్రతిపక్ష పార్టీలు ఓరువలేక తప్పుడు కూతలు కురుస్తున్నారు దయచేసి ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రిపిక ఎల్లస్వామి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు కోరారు.





### కొండపర్తి గ్రామానికి అన్ని వైపుల రోడ్డు సౌకర్యం కల్పించే బాధ్యత నాది..

కొండపర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి వరంగంటి సత్యనారాయణ రెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపితే అభివృద్ధి వేగవంతం చేస్తా గ్రామానికి 36 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చా సర్పంచ్ నీ గెలిపితే మరొక 50 ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తా అలాగే గ్రామానికి అంతర్గత సిసి రోడ్లు డ్రైనేజ్ గ్రామ పంట పొలాలకు రోడ్లు నిర్మాణానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. మన ప్రజా ప్రభుత్వంలో ఆడబిడ్డకు ఆత్మగౌరవం గా ఉండాలని ఉద్దేశంతో బతుకమ్మ చీరలు ఇస్తుంటే ప్రతిపక్ష పార్టీలు డబ్బులు వసూలు చేస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరుని చేయాలని గొప్ప సంకల్పంతో ముందుకు వెళుతున్న సందర్భంగా ప్రతిపక్ష పార్టీలు ఓరువలేక తప్పుడు కూతలు కురుస్తున్నారు దయచేసి ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సత్య నారాయణ రెడ్డి ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు కోరారు.

ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, వార్డ్ అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.







